


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 02 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక :29 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఇడుపులపాయ చేరుకున్న జగన్, షర్మిల



కడప: సీఎం జగన్, వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి షర్మిల ఇడుపులపాయకు చేరుకున్నారు. అన్నాచెల్లెల్లు వేరువేరు సయమాల్లో ఇడుపులపాయకు వచ్చారు. అయితే 2వ తేదీ ఉదయం 9.30కి గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి 9.30 నుంచి 10.05 వరకు కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని దివంగత మాజీ సీఎం వైఎస్ఆర్ ఘాట్‌లో ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ పాల్గొంటారు. 10.15 నుంచి పార్టీ కార్యకర్తలతో మాట్లాడతారు. 11 గంటలకు బయలుదేరి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుని ప్రత్యేక విమానంలో 11.30కు బయలుదేరి గన్నవరం చేరుకుంటారు. 12.45కు తాడేపల్లిలోని సీఎం నివాసానికి వెళతారు. షర్మిల, విజయలక్ష్మి కూడా రేపు కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించనున్నారు. అయితే జగన్‌తో తారసపడకుండా ఉండేలా షెడ్యూల్ రూపొందించుకున్నట్లు తెలిసింది. వైఎస్ఆర్ 12వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి విజయలక్ష్మి గురువారం (2న) హైదరాబాద్‌లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇడుపులపాయలో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించిన తర్వాత విజయలక్ష్మి నేరుగా హైదరాబాద్‌కు వస్తారని చెబుతున్నారు.

## మద్య నిషేధం ఉత్తుత్తి మాటలే: దేవినేని ఉమ



అమరావతి: ఏపీలో మద్యం నియంత్రణ, నిషేధం ఉత్తుత్తి మాటలేనని తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ట్విట్టర్ వేదికగా విమర్శించారు. భారీ ఆదాయమే ప్రభుత్వ లక్ష్యమని, బ్రాండ్ల మద్యం మాయం చేసి.. పిచ్చి బ్రాండ్లు, నాసిరకం మద్యమే ముద్దని ప్రభుత్వం చెబుతోందని, పేదల బతుకులతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. పదికి తీసుకొని వంద రూపాయల వసూలుతో మహా దోపిడి చేస్తూ.. పేదల జేబులు ఖాళీ చేస్తున్న మాట వాస్తవం కాదా? అని దేవినేని ఉమ ప్రశ్నించారు.

## రైతు భరోసా కేంద్రాలు నిర్మించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్

అమరావతి: ఎస్సీలకు ఇచ్చిన అసైన్మెంట్ పట్టా ఇళ్లలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మించడాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.



తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకురు గ్రామంలో ఎస్సీ కుటుంబాలకు ఇచ్చిన భూముల్లో ప్రభుత్వం భవనాల నిర్మాణం చేపట్టిందని ఆరోపించారు. సవాల్ చేస్తూ హైకోర్టులో గడ్డం చంద్రశేఖర్ పిటిషన్ వేశారు. ఇది చట్టవిరుద్ధమని పిటిషనర్ తరుపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. శ్రావణ్‌కుమార్ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. నిరుపేద కుటుంబాలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలలో ఎటువంటి భవన నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## భారత్‌లో కొత్తగా 41,965 కరోనా కేసులు

న్యూఢిల్లీ: దేశంలో కరోనా కేసులు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో భారత్‌లో కొత్తగా 41,965 కరోనా కేసులు నమోదయ్యాయి. 460 మంది మృతి చెందగా.. 33,964 మంది పాజిటీవ్ బాధితులు కోలుకున్నారు. దేశంలో మొత్తం



ఇప్పటి వరకు కరోనా కేసుల సంఖ్య 3,28,10,845కి చేరింది. 4,39,020 మృతి చెందారు. కరోనా చికిత్స నుంచి 3,19,93,644 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 3,78,181 యాక్టీవ్ కేసులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 65,41,13,508 మందికి టీకా పంపిణీ చేసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బుధవారం ఉదయం విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో వెల్లడించింది.

# విత్తనం నుంచి విక్రయం వరకు రైతుకు అండగా నిలవాలి: సీఎం జగన్



తాడేపల్లి: ఆర్గానిక్ ఫార్మింగ్ సమాచారం రైతులకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్‌బీకేలలో తగినంత ఫర్టిలైజర్ అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖపై సీఎం వైఎస్ జగన్ బుధవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌బీకే ఛానల్‌లో స్పెషలిస్ట్ సైంటిస్ట్‌ను భాగస్వామ్యం చేయాలని, స్మార్ట్ ఫోన్లలో ఆర్‌బీకే ఛానల్ యాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. బోర్ల కింద, వర్షాధార భూములలో చిరు ధాన్యాలు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. వరికి బదులు చిరుధాన్యాలు సాగు చేసినా ఆదాయాలు బాగా వస్తాయన్న అంశంపై రైతుల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలా చేస్తున్న రైతులను ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు సూచిందిచారు. చిరుధాన్యాల సాగుచేస్తున్న రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చేలా భరోసా కల్పించాలని, దాని వల్ల రైతులు మరింత ముందుకు వస్తారని తెలిపారు. వ్యవసాయ సలహా మండళ్ల సమావేశాలు జరుగుతున్న తీరుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. రైతులతో ఏర్పడ్డ వ్యవసాయ సలహామండళ్లలో వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు, సమస్యలు నేరుగా కలెక్టర్ల దృష్టికి వెళ్లాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైయిన్లు సహా ఇరత్రా పనులపై ఇప్పుడే వివరాలు తెప్పించుకుని దీనికి తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతులు చెప్తున్న సమస్యలను తీర్చే బాధ్యత కచ్చితంగా అధికారులు తీసుకోవాలని, దానిపై దృష్టి పెట్టాలలని సీఎం జగన్ అన్నారు. వ్యవసాయ సలహామండళ్ల కారణంగా సత్ఫలితాలు ఇస్తున్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. సుమారు లక్ష మందికిపైగా రైతులు వ్యవసాయ సలహామండళ్లలో ఉన్నారని అధికారులు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు కోరిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను నిర్దేశిత సమయంలోగా అందాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. రైతు భరోసాకేంద్రాల పనితీరు, సామర్థ్యం ఆమేరకు మెరుగుపడాలన్నారు. నాణ్యత ఉన్నవాటిని రైతులకు అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్బీకే కేంద్రాల ద్వారా కూడా రైతుల సమస్యలు నేరుగా ఉన్నతస్థాయికి తెలిసే వ్యవస్థను కూడా సిద్ధం చేయాలని తెలిపారు. అత్యాధునిక పరిజ్ఞానాన్ని (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) దానికి వినియోగించుకోవాలని పేర్కొన్నారు. నేచురల్ ఫార్మింగ్‌పైనా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నేచురల్ ఫార్మింగ్ విధానాలను డిస్‌ప్లే చేయాలని సూచించారు. దానికి సంబంధించిన సామగ్రి కావాలంటే వెంటనే రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ఆర్బీకే కేంద్రాలకు అనుబంధ భవనాలను విస్తరించుకుంటూచిన్నపాటి గోడౌన్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను అదేశించారు. అక్కడే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నిల్వచేసుకోవచ్చన్నారు. భవనాలను విస్తరించి నిర్మించేంతవరకూ అద్దె ప్రాతిపదికన కొన్ని భవనాలు తీసుకోవాలని సూచించారు. ఆర్బీకేల పనితీరుమీద కూడా సర్టిఫికెషన్ ఉండాలన్నారు. ఆర్బీకేల పనితీరుపె నిరంతర పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని పేర్కొన్నారు. ఆర్బీకేల పనితీరును మెరుగుపరిచే దిశగా ఐఎస్‌వో సర్టిఫికేషన్ పొందే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. దానివల్ల వాటి పనితీరు క్రమంగా మెరుగుపడుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఎస్ఓపీలను రూపొందించుకోవాలని తెలిపారు. వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంపైనా సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. పొలంబడి కార్యక్రమాల షెడ్యూలును రైతు భరోసాకేంద్రాల్లో ఉంచాలని అధికారులను ఆదేశించారు. 15 రకాల పంటలపై పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అగ్రికల్చర్ కాలేజీలు, యూనివర్శిటీ విద్యార్థులు ఆర్బీకేల్లో విధిగా పనిచేసేలా చూడాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.

# ఇస్రోలో ఆదానీ

నెల్లూరు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) అంతరిక్ష శాస్త్ర, సాంకేతిక పరిశోధన రంగంలో అగ్రదేశాలకు తీసిపోకుండా సేవలందిస్తోన్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)ను మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరిస్తోంది. ఇందుకోసం తొలుత పోలార్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్స్ (పిఎస్ఎల్‌వి) తయారీ ప్రక్రియను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రక్రియను ప్రారంభించింది. ఇప్పటి వరకు అంతరిక్ష పరిశోధనలను ఇస్రో స్వయంగా నిర్వహిస్తూ వస్తోంది. కేంద్రం పిఎస్ఎల్‌వి తయారీ పనులను అతి త్వరలోనే కార్పొరేట్లకు అప్పగించనుంది. పిఎస్ఎల్‌వి తయారీ కాంట్రాక్టును పొందడానికి అదానీ గ్రూపు, ఎల్అండ్‌టి గ్రూపు లాంటి బడా కార్పొరేట్లు పోటీ పడుతున్నాయి. ఈ రెండు సంస్థలు వేరు వేరు కన్సారియంలుగా ఏర్పాడి ఆసక్తి బిడ్లను దాఖలు చేశాయి. వీటితో పాటుగా ప్రభుత్వ రంగ సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(భెల్) ఏకైకా కంపెనీగా బిడ్స్‌ను దాఖలు చేసింది. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ సంయుక్తంగా పిఎస్ఎల్‌వి కాంట్రాక్టును పొందడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఎల్అండ్‌టి సారధ్యంలోని కన్సార్టియంలో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఉందని సమాచారం. ఈ బిడ్లన్నీ కూడా టెక్నో?కమర్షియల్ గణింపు కింద ఉన్నాయని న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాధాకఅష్ణన్ పేర్కొన్నారు. మూల్యాంకనం పూర్తయిన తర్వాత అర్హత సాధించిన కన్సార్షియాన్ని ఎంపిక చేసి పిఎస్ఎల్‌వి తయారీ కాంట్రాక్ట్ పనులను అప్పగిస్తామని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రక్రియ ముగిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత నెల 30 నాటికి అదాని గ్రూప్, ఎల్ అండ్‌టి, భెల్ నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్స్ దాఖలయ్యాయి. ఇస్రో దాదాపుగా 150 చిన్న, పెద్ద సంస్థలతో కలిసి పని చేస్తున్నప్పటికీ.. పిఎస్ఎల్‌వి తయారీ ప్రక్రియ పూర్తిగా ప్రయివేటుపరం కావడం ఇదే తొలిసారి కానుంది. దీంతో ప్రధాని మోడీ అత్యంత సన్నిహితుడిగా పేరున్న కార్పొరేట్ దిగ్గజం గౌతం అదానీ ఇక అంతరిక్ష పరిశోధనల రంగంలోకి అడుగు పెట్టనున్నారని స్పష్టం అవుతోంది. ప్రభుత్వ రంగ సంస్థల విక్రయ ప్రక్రియలో భాగంగా ఇస్రోను కూడా ప్రయివేటుకు అప్పగించడానికి ఇది తొలి దశ అని నిపుణులు పేర్కొంటున్నారు. ఇస్రోను సైతం కార్పొరేట్ల దాహానికి అప్పగించడం అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు 1993లో తొలి సారి పిఎస్ఎల్‌విని ప్రయోగించారు. 25 ఏళ్లలో దాదాపుగా 50 మిషన్లను నింగిలోకి పంపారు. 2019-20లో ఎన్ఎస్ఐఎల్ రూ.300 కోట్ల రెవెన్యూ ఆర్జించగా.. గడిచిన ఆర్థిక సంవత్సరం లోనూ అంత కంటే ఎక్కువ మొత్తమే ఆదాయాన్ని పొందిందని సమాచారం.

## ఏపీలో కొత్తగా 1,186 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 56,155 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,186 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 10 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,867 కు చేరింది. గత 24 గంటల్లో 1,396 మంది కోవిడ్ నుంచి కోలుకుని



క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,86,962 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బుధవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 14,473 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,15,302 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,66,85,469 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

# 27 నెలలు అవుతున్నా సీపీఎస్ రద్దును పట్టించుకోవడం లేదు: కొల్లు రవీంద్ర



విజయవాడ: సీపీఎస్ రద్దుపై కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో ఉద్యోగ సంఘాలు ఆందోళనకు దిగాయి. ఉద్యోగుల ఆందోళనకి మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర సంఘీభావం ప్రకటించారు. ఉద్యోగులు సీపీఎస్ కోసం జరిపే పోరాటంలో టీడీపీ అండగా ఉంటుందని కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంపై ఉద్యోగుల ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు నిరసనలు తెలియచేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సీపీఎస్ విధానాన్ని వారం రోజుల్లో రద్దు చేస్తానని ముఖ్యమంత్రి జగన్ అప్పట్లో హామీ ఇచ్చారని కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న సీపీఎస్ రద్దును పట్టించుకోవడం లేదన్నారు. సీపీఎస్ రద్దుపై జగన్ ఎక్కడా మాట్లాడటం లేదన్నారు. ఉద్యోగ సంఘాల మధ్య చీలికలు తీసుకువస్తున్నారన్నారు. పీఆర్సీలు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. సీపీఎస్ రద్దు చేయమని అడిగితే ఉద్యోగులను వేధిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే సీపీఎస్ రద్దు మీద ఆయన ఇచ్చిన హామీని అమలు చేయాలని కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు.

## తాడేపల్లిలో జగన్ దాక్కున్నారు: లోకేష్

తూర్పు గోదావరి: పోలవరం నిర్వాసితులకు భయపడి తాడేపల్లిలోని తన ఇంట్లో సీఎం జగన్ దాక్కుంటున్నారని టీడీపీ నాయకుడు నారా లోకేష్ ధ్వజమెత్తారు. కేంద్రానికి జగన్ లేఖలు రాసి నిధులు రాకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. నిర్వాసితుల కోసం సీఎం జగన్ మాట్లాడటం లేదని పార్లమెంట్‌లో చెబుతున్నారన్నారు. నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్షంతో భేటీ అవుతామన్నారు. అందరినీ కలుపుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని లోకేష్ హెచ్చరించారు. జిల్లాలోని దేవిపట్నం మండలం పెదవేంపల్లిలో నారా లోకేష్ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా అక్కడి పునరావాస కాలనీని ఆయన పరిశీలించారు. నిర్వాసితుల సమస్యలను లోకేష్ అడిగి తెలుసుకున్నారు. పునరావాస కాలనీల్లో కనీస సౌకర్యాలు లేవంటూ నిర్వాసితులు గగ్గోలు పెట్టుకున్నారు.

## అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందిస్తున్నాం: సజ్జల

తాడేపల్లి: ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఓ వర్గం మీడియా కుట్ర పన్నుతోందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఆయన బుధవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. పెన్షన్ల విషయంలో టీడీపీ అపోహలు సృష్టిస్తోందని



దుయ్యబపట్టారు. పెన్షన్లు తగ్గిస్తున్నారని టీడీపీ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అర్హులందరికీ పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు హయాంలో పెన్షన్ ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. పూర్తిగా పరిశీలించాకే అనర్హులను తొలగిస్తున్నామని పేరొన్నారు. చంద్రబాబు ఓడిపోయినప్పటి నుంచి ఓ వర్గం మీడియా బాధ పుడుతోందని సజ్జల ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో పెన్షన్లు 40-50 లక్షల మందికి మించలేదని తెలిపారు. ఎన్నికలు దగ్గరకొచ్చే సమయంలో హడావుడిగా సంఖ్యను పెంచారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 61 లక్షల మందికి పైగా అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన వృద్ధులకు సంబంధించి పూర్తి లెక్కలు తమ దగ్గర ఉన్నాయని పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 02 సెప్టెంబరు 2021

## హస్మత్ ఘని వెన్నుపోటే ఆఫ్గన్ పతనానికి కారణమా?

అంత:పురం రాజకీయాలు ఒక పట్టాన అర్థం కావు. ఎవరు నిజమైన మిత్రులో, ఎంతవరకు విశ్వాస పాత్రులో పక్కాగా అంచనా వేయడం అసాధ్యం. అదే అధినేతల పాలిట ఒక్కోసారి శాపవుతుంది. వారి పతనానికి దారితీస్తుంది. పాత రోజుల్లో కుట్రలు, కుతంత్రాలతో ఒకరినొకరు చంపుకోవడం, విషమిచ్చి చంపడం వంటివి ఉండేవి. ఒకనాటి పల్నాటి యుద్ధమే ఇందుకు నిదర్శనం. తాజాగా రెండు దశాబ్దాల క్రితం మన పొరుగు దేశమైన నేపాల్ రాజ కుటుంబంలో అధికార పోరులో భాగంగా ఏకంగా ఊచకోతలు సాగాయి. తరువాతి రోజుల్లో సంపన్న ఇస్లామిక్ దేశమైన సౌదీ అరేబియాలోనూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకున్నాయి. ఇదంతా చరిత్ర. ఇప్పుడు ఆధునిక కాలంలో హత్యలు, ఊచకోతలు వంటివి లేకున్నా రాజ్యాధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు జరుగుతూనే ఉన్నాయి. నమ్మినవాళ్లు చివరి క్షణంలో వైరిపక్షంలో చేరిపోవడం, మాట మార్చడం వంటి ఘటనల వల్ల రాజ్యాధికారం పోగొట్టుకుంటు న్నారు. మధ్య ఆసియా దేశమైన అఫ్ఘనిస్థాన్ లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలే ఇందుకు నిదర్శనం. 2015లో అధ్యక్షుడిగా ఎన్నికైన అష్రాఫ్ ఘనీ గత నాలుగేళ్లుగా చక్రం తిప్పుతున్నారు.తన సోదరుడు హస్మత్ ఘనీ, సన్నిహితుడు మిర్వాయిస్ యాసినీ ఆయనకు పాలనలో చేదోడువాదోడుగా ఉంటున్నారు. కీలక అంశాలపై అష్రాఫ్ ఘనీ వారితో చర్చించేవారు. అనంతతరమే నిర్ణయాలు తీసుకునే వారు. గత కొన్ని నెలలుగా తాలిబన్లు చొచ్చుకు వస్తున్నప్పటికీ సోదరుడు హస్మత్ ఘనీ, నమ్మకమైన నేస్తం మిర్వాయిస్ పైనే ఆయన మొత్తం భారం మోపారు. తాలిబన్లను వ్యతిరేకించడంలో వీరిద్దరూ ఎప్పుడూ ముందుండే వారు. అంతేకాక తాలిబన్లు దేశంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతారు తప్ప యావత్ దేశాన్ని కైవశం చేసుకునే శక్తి లేదని అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీకి వివరించే వారు. ఆయన కూడా వారి మాటలను విశ్వసించే వారు. చివరకు తన సోదరుడైన హస్మత్ ఆఖరిలో మాట మార్చి తాలిబన్ల వైపు చేరిపోయారు.దీంతో గత్యంతరం లేక అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ ప్రాణభయంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) కు పారిపోయారు. హస్మత్ ఘనీ కుచిస్ గ్రాండ్ కౌన్సిల్ చీఫ్ గా పని చేసేవారు. అఫ్ఘాన్ పార్లమెంటు దిగువ సభ డిప్యూటీ స్పీకర్ అయిన మిర్వాయిస్ యాసినీ తూర్పు నంగార్హర్ రాష్ట్రానికి ప్రతినిధి. పస్తూన్ తెగకు చెందిన వారు. దేశానికి తాలిబన్లే పెద్ద ముప్పని తరచూ చెబుతుండేవారు. 1996-2001 మధ్య కాలంలో అధికారంలో ఉన్న తాలిబన్లకు వ్యతిరేకంగా పోరాడారు. వారి పతనం తరవాత ప్రభుత్వంలో చేరారు. అష్రాఫ్ ఘనీకి తెలియకుండా చివరిక్షణంలో మిర్వాయిస్ తాలిబన్లతో చేతులు కలపడం వల్లే వారు అంత వేగంగా దేశాన్ని వశం చేసుకోగలిగారు. దీంతో చివరకు చేసేదేమీ లేక తట్టాబుట్టా సర్దుకుని అధ్యక్షుడు అఫ్రాఫ్ ఘనీ పలాయనం చిత్తగించాల్సి వచ్చిందన్న వాదన అఫ్ఘాన్ దౌత్య వర్గాల నుంచి వినపడుతోంది.అయితే మిర్వాయిస్ ఏ పరిస్థితుల్లో తాలిబన్ల వైపు చేరారన్న విషయంలో స్పష్టత లేదు. మునిగే పడవ వంటి అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ వైపు ఉండటం వల్ల కన్నా అధికారానికి దగ్గర్లో ఉన్న తాలిబన్ల వైపే ఉంటే మేలన్నది ఆయన అంచనా అయి ఉండవచ్చు. చివరికి ఆయన అంచానాయే నిజమైంది. దేశ రాజధాని నగరం కాబూల్ భద్రతా వ్యవహారాల బాధ్యతలను మిర్వాయిస్ యాసినీకి తాలిబన్లు అప్పగించారు. అంత:పుర రాజకీయాలకు, కుట్రలు, కుతంత్రాలకు హస్మత్ ఘనీ, మిర్వాయిస్ ఉదంతాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# గల్లా ఫ్రమ్ విజయవాడ



గుంటూరు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)గల్లా జయదేవ్ పార్లమెంటు సభ్యుడిగా పెర్ ఫార్మెన్స్ లో వీక్ గా కనపడుతున్నారు. ఆయన రెండుసార్లు వరసగా గెలిచినప్పటకీ ఈసారి మాత్రం ఆయనకు గెలుపు విషయంలో ఇబ్బందులు తప్పవు. పార్ట్ టైం పార్లమెంటు సభ్యుడిగా ఉన్న గల్లా జయదేవ్ ను ఈసారి గుంటూరు నుంచి షిఫ్ట్ చేసే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. దీనిపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పటికే ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది.పార్లమెంటు సభ్యుల ఎంపిక విషయంలో చంద్రబాబు ఈసారి ఆచితూచి అడుగులు వేయనున్నారు. ఎంపీలు సరైనోళ్లు ఉంటే అసెంబ్లీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతుందన్న అంచనా ఉంది. అందుకే ఎంపీ అభ్యర్థుల విషయంలో చంద్రబాబు ఈసారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ పై ఉన్న అసంతృప్తి చంద్రబాబు చెవిలో పడింది. దీంతో ఆయనకు అక్కడి నుంచి వేరే ప్లేస్ కు తరలించాలన్న ఆలోచనలో ఉన్నారు.చిత్తూరుకు చెందిన గల్లా జయదేవ్ ను గుంటూరు పార్లమెంటు సభ్యుడిగా చంద్రబాబు పోటీ చేయించారు. రాయపాటి కుటుంబాన్ని కాదని గల్లాకు చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో గల్లా జయదేవ్ విజయం సాధించారు. అయితే ఆయనపై పార్టీలోనే అసంతృప్తి ఉంది. ఆయన పనితీరు సరిగా లేదని, క్యాడర్ కు కూడా అందుబాటులో ఉండరన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఎక్కువగా వ్యాపారాలపై ఆయన దృష్టి పెడతారంటున్నారు. దీంతో గల్లా జయదేవ్ ను ఈసారి గుంటూరు నుంచి పోటీ చేయిస్తే కష్టమేనన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచే విన్పిస్తున్నాయి.మరోవైపు బెజవాడ ఎంపీ కేశినేని నానిపై పార్టీ నేతల్లో అసంతృప్తి ఉంది. దీంతో గల్లా జయదేవ్ ను ఈసారి బెజవాడ పార్లమెంటుకు పోటీ చేయించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లు సమాచారం. కేశినేని నానిని వీలయితే గుంటూరు నుంచి లేకుంటే పక్కన పెట్టేయాలన్నదే చంద్రబాబు నిర్ణయమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద గల్లా జయదేవ్ విజయవాడ పార్లమెంటుకు ఈసారి పోటీ చేస్తారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

# మూడో దసరా వచ్చేసింది..

విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఏపీలో జగన్ సీఎం అయ్యాక ఇప్పటికి రెండు దసరాలు వచ్చాయి. ముచ్చటగా మూడవసారి దసరా వస్తోంది. ఆనాటికైనా జగన్ విశాఖకు షిఫ్ట్ కావడం జరుగుతుందా అన్న చర్చ అయితే వస్తోంది. జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన వచ్చాక ఉ గాది, దసరాలకు ఎంతో ప్రాముఖ్యత పెరిగింది. ఆ టైమ్ కి మంచి ముహూర్తాలు చూసుకుని జగన్ విశాఖ వచ్చేస్తున్నాడు అంటూ ఇప్పటికి చాలా రకాలుగా ప్రచారం జరిగింది. ఇపుడు కూడా మళ్ళీ పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. దసరా నుంచి విశాఖలో సీఎం క్యాంప్ ఆఫీస్ నుంచి జగన్ పాలన సాగిస్తారు అన్నదే దాని సారాంశం.ఇక ప్రస్తుతం తాడేపల్లిలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయం కూడా విశాఖకు తొందరలో తరలి వస్తుంది అంటున్నారు. దాని కోసం విశాఖ బీచ్ రోడ్డులో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఒక బిల్డింగుని కూడా ఖాయం చేశారని అంటున్నారు. అత్యాధునిక హంగులు కలిగిన ఈ భవనంలో వైసీపీ సెంట్రల్ ఆఫీస్ ని ఏర్పాటు చేయడం ద్వారా విశాఖ సాగరతీరాన్ని ఏపీ రాజకీయాలకు కేంద్ర బిందువుగా మార్చాలని జగన్ భావిస్తున్నారట. సాధారణంగా పార్టీ హెడ్డాఫీసులు రాజధానిలోనే ఉంటాయి. కాబట్టి ఆ విధంగా అనధికారికంగా విశాఖను రాజధానిగా వైసీపీ డిక్లేర్ చేసినట్లు అవుతోంది అంటున్నారు.జగన్ మూడు రాజధానులంటూ ఆర్భాటంగా ప్రకటించారు. దానికి న్యాయపరమైన చిక్కులు ఉన్నాయి. కోర్టులో విచారణ జరిగి తీర్పులు వచ్చినా అది సుప్రీం కోర్టు దాకా కూడా వెళ్ళే చాన్స్ ఉంది. ఆ తీర్పు వచ్చేటప్పటికి బహుశా ఎన్నికలు కూడా 2024లో జరిగిపోవడం ఖాయం. దాంతో తన మాట నిలబెట్టుకోవాలన్నా ఈ ప్రాంతీయుల ఆశలు నెరవేర్చాను అన్న తృప్తి ఉ ండాలన్నా జగన్ చేయగలింది ఎంతో కొంత ఉంది. అందుకే ఆయన తన చేతుల్లో ఉన్న వాటినే ఇపుడు చురుకుగా పరిశీలిస్తున్నారు అంటున్నారు.కర్నూలు కి న్యాయ రాజధాని రావాలి అంటే అంత తొందరగా జరగని పని. అందుకే హైదరాబాద్ లో

ఉన్న మానవహక్కుల ఆఫీస్ ని కర్నూలు లో పెట్టడానికి జగన్ రెడీ అవుతున్నారుట. మరో వైపు లోకాయుక్త కార్యాలయాన్ని కూడా కర్నూలు లో పెట్టడానికి జగన్ సర్కార్ రెడీ అయింది. అలాగే హై కోర్టు అనుబంధ ఆఫీసులను కూడా కర్నూలు లో ఉండేలా చూస్తున్నారుట. అలా కర్నూలు కి న్యాయ రాజధాని కళను అద్దాలనుకుంటున్నారు. అదే టైమ్ లో విశాఖలో సీఎం క్యాంప్ ఆఫీస్ ని ఏర్పాటు చేసుకోవడానికి న్యాయపరమైన అడ్డంకులు ఉండవు అంటున్నారు. దాంతో తొందరలోనే జగన్ అటు కర్నూలు, ఇటు విశాఖ జనాలు మెచ్చేలా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు అంటున్నారు. దానికి ముహూర్తం ఈసారి దసరా రోజు కావచ్చు అన్న ప్రచారం అయితే సాగుతోంది.

# రాష్ట్ర వాటాలు ఓడీలే

విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు రాష్ట్ర వాటా నిధులు మొత్తం ఓవర్‌డ్రాఫ్ట్ (ఓడి) ద్వారానే సమీకరించాలని రాష్ట్ర ఆర్థికశాఖ నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకర్లకు, కేంద్ర ఆర్థికశాఖకు కూడా తాజాగా రాష్ట్రం లేఖ రాసింది. ప్రధానంగా ఐదు కేంద్ర ప్రాయోజిత పథకాల రంగాల్లో రూ. 7,200 కోట్లను ఓడితో సమీకరించాలని నిర్ణయించింది. దీనిపై ఇప్పటివరకు బ్యాంకర్లు సానుకూలంగా స్పందించకపోయినప్పటికీ, వారితో మరోసారి చర్చలు జరపాలని, ఎలాగైనా వారిని ఒప్పించాలని నిర్ణయించింది.రాష్ట్రంలో దాదాపు 40కిపైగా కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలు జరుగుతుండగా, వాటికి సంబంధించిన లావాదేవీలు ఒకే నోడల్ బ్యాంకు ద్వారా నిర్వహించాలని, ఆ ఖాతాను తమ ఆధీనంలోని పిఎఫ్‌ఎంఎస్‌కు అనుసంధానం చేయాలని కేంద్రం అదేశించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సింగిల్ నోడల్ ఏజెన్సీ బ్యాంకు, ఆ బ్యాంకు నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందేందుకు రాష్ట్ర ఆర్థికశాఖ ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తోంది. దీనిలో భాగంగా సింగిల్ నోడల్ బ్యాంకుగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాను గుర్తించింది. దీనికి సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. అదే సమయంలో ఐదు రంగాలకు సంబంధించి పది పథకాలకు ఓడి సౌకర్యం కల్పించాలని బ్యాంకర్లకు శుక్రవారం లేఖ రాసింది. ఈ పది పథకాలకు మొత్తం 18,466 కోట్లు ఖర్చు అవుతుంది. ఇందులో కేంద్ర వాటాగా 11,229 కోట్లు వస్తుండగా, మిగిలిన 7,237 కోట్లను రాష్ట్రం తన వాటాగా భరించాల్సి ఉ ంటుంది. అయితే ప్రస్తుతం తన వాటా నిధులను భరించే పరిస్థితిలో లేకపోవడంతో ఆ నిధులను ఓడీగా సమకూర్చుకోవాలని నిర్ణయించింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అమలు చేసే కేంద్ర ప్రాయోజిత పథకాల్లో ఉ పాధిహామీ (25 శాతం పనులు), పిఎంజిఎస్‌వై (40శాతం పనులు), స్వచ్ఛ భారత్ మిషన్ (40 శాతం పనులు), నిర్మల్ భారత్ మిషన్ (40 శాతం పనులు)కు సంబంధించి 6,950 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందులో కేంద్ర వాటా 5,010 కోట్లు, రాష్ట్ర వాటా 1,940 కోట్ల రూపాయలు ఉ ంటుంది. అలాగే వైద్య రంగంలో మౌలిక సౌకర్యాల కోసం జాతీయ హెల్త్ మిషన్ ద్వారా వచ్చే 40 శాతం పనులకు కేంద్రం 1,742 కోట్లు, రాష్ట్రం 1,162 కోట్లు, సమగ్ర శిక్ష సొసైటీ ద్వారా మధ్యాహ్న భోజన పథకం, సర్వశిక్ష అభియాన్ పనులకు కేంద్రం 1,556 కోట్లు, రాష్ట్రం 1,137 కోట్లు, అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర, రాష్ట్రాలు 50 శాతం చొప్పున 650 కోట్లు, గృహ నిర్మాణ శాఖ ద్వారా కేంద్రం అమలు చేసే ప్రధానమంత్రి ఆవాస యోజన కింద కేంద్రం 2270 కోట్లు, రాష్ట్రం 2448 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే తన వాటా నిధులపై ఓడి సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లకు లేఖ రాసింది. సిరగిల్ నోడల్ ఏజెన్సీ బ్యాంకును గుర్తించడం, ఖాతాలు తెరవడం, ఆ వివరాలను పిఎఫ్‌ఎంఎస్‌కు అనుసం ధానం చేయడం వంటి చర్యలకు సెప్టెంబర్ నెలాఖరు పడుతుందని కేంద్రానికి వివరించింది. ఇప్పటికే నిధులను అమలు సంస్థలకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కూడా కేంద్రానికి వివరించింది. సింగిల్ నోడల్ ఏజెన్సీ బ్యాంకుగా స్టేట్‌బ్యాంకును గుర్తించినట్లు రాష్ట్రం పేర్కొంది.

# ప్రాచీన తెలుగు అధ్యయన కేంద్రం తరలింపు తగదు

### డి ఆర్ వో కు మిడతల వినతి

నెల్లూరు సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ప్రాచీన తెలుగు అధ్యయన కేంద్రాన్ని తిరుపతి కి తరలించడాన్ని వ్యతిరేకిస్తున్నామని బిజెపి జల సంరక్షణ రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ నెల్లూరు డి ఆర్ ఓ చిన ఓబులేసుకు వినతి పత్రం సమర్పించారు. నెల్లూరు జిల్లా లోనే స్తలం కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో అధ్యయన కేంద్రం ఉండాలని తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ గట్టిగా పట్టు బట్టి నప్పటికి భారత ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు చొరవతో అధ్యయన కేంద్రం నెల్లూరు కు వచ్చిందన్నారు. గత 2 సం లు గా స్తలం కేటాయించకుండా,

జగన్ సర్కార్ నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తుందన్నారు. 2021 9 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన రెడ్డి, తిరుపతి లో స్తలం కేటాయించమని చిత్తూరు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలివ్వడంను జీర్ణించుకోలేకున్నమని రమేష్ తెలిపారు . ఆంగ్ల మాధ్యమం వ్యాప్తి చేసేందుకు , తెలుగు బాషను క్షీణదశలోకి నెట్టిందుకు, కుట్ర గా భావి స్తున్న ముని రమేష్ తెలిపారు. ఈ కార్యకమంలో ఏవి సుబ్బయ్య, ప్రభాకర్, ఉదత ప్రభాకర్ ,జయ చంద్ర ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ ముందు వివాహిత అందోళన

కడప సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) కడప జిల్లా రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ ఎదుట గ్రామస్థులు ఆందోళకు దిగారు. తన భర్త సుబ్రమ్మణ్యంపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారంటూ అయ్యవారి పల్లి గ్రామానికి చెందిన అంజలి అనే వివాహిత గ్రామస్థులతో కలసి ధర్నాకు దిగింది. స్థల వివాదంలో తన భర్తను కొంతమంది వ్యక్తులు వేధిస్తున్నారని, ఇదే కాకుండా అక్రమ కేసులు కూడా పెట్టి మానసిక వేదింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై తనకు న్యాయం చెయ్యాలని కోరుతోంది.

# ఎన్టీఆర్ బొమ్మతోనే లోకేష్



విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఎన్టీఆర్ తెలుగు వారి ఆస్తి. ఆయన రాజకీయ నాయకుడిగా కాక ముందే ప్రతీ ఇంట్లో, ప్రతీ కంట్లో హీరోగా కొలువున్న నాయకుడు. ఇక ప్రజా నాయకుడిగా కూడా ఎన్టీఆర్ సాధించిన ఖ్యాతి చాలా గొప్పది. ఆయన ఏడున్నరేళ్ల పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. దాని ద్వారా చిర కీర్తిని ఆర్జించారు. ఆయన అల్లుడు చంద్రబాబు హయాంలో అన్న గారి పేరు కాస్తా మసకబారినా మనవడు లోకేష్ మాత్రం తాతతోనే తన రాజకీయం అంటున్నారుట. ఒక విధంగా చూస్తే ఇది లోకేష్ మార్క్ పాలిటిక్స్ గా టీడీపీలో చూస్తున్నారు.కేరాఫ్ చంద్రబాబు అంటే జనాలకు పెద్దగా ఎక్కడంలేదు. ఎందుకంటే చంద్రబాబుకు స్వయం ప్రకాశం లేదు. ఆయన ఏదో ఎత్తులు పొత్తులతో తన రాజకీయ బండిని ఇక్కడిదాకా లాక్కువచ్చారు. మరి లోకేష్ ఎదగాలి అంటే ఏం చేయాలి అంటే ఎన్టీఆరే దిక్కు అంటున్నారు. ఇప్పటి తరానికి ఎన్టీఆర్ ని మరోసారి గుర్తు చేయడం ద్వారా తన రాజకీయ పంటను పండించుకునేందుకు లోకేష్ రెడీ అవుతున్నారుట. అదెలా అంటే జై ఎన్టీయార్, జై తెలుగుదేశం నినాదాలే తారకమంత్రాలుగా లోకేష్ బాబు ఇక మీదట ఏపీని చుట్టేయబోతున్నారుట.జగన్ కి జనంలో ఫాలోయింగ్ ఎలా వచ్చింది అంటే ఓదార్పు యాత్రలు, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణలతోనే. ఆయన అలా ఏపీ నిండా వైఎస్సార్ బొమ్మలను ఎక్కడికక్కడ ప్రతిష్టించేశారు. తద్వారా తన నాయకత్వాన్ని పెంచుకున్నారు. సరిగ్గా ఈ పాయింట్ నే పట్టుకుని లోకేష్ కూడా రంగంలోకి దిగిపోతున్నారు. ఏపీలోని పదమూడు జిల్లాల్లోని ప్రతీ పల్లెలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు ఉండేలా చినబాబు ప్లాన్ చేస్తున్నారు. ఆ విగ్రహాలను ప్రారంభించడం ద్వారా తాను తాతకు సిసలైన వారసుడిని అని చెప్పాలన్నది ఆయన తపన. అదే విధనా తెలుగుదేశం శ్రేణులను కూడా చైతన్యపరచడం. తన నాయకత్వాన్ని వారు ఆమోదించేలా చేసుకోవడం. ఇదే లోకేష్ మాస్టర్ ప్లాన్ అంటున్నారు.తన నుంచి అధికారాన్ని లాక్కుని నయా ఔరంగజేబు మాదిరిగా చంద్రబాబు వ్యవహరించారు అని తన జీవిత చరమాంకంలో ఎన్టీఆర్ శాపనార్ధాలు పెట్టారు. చంద్రబాబు ఎంతలా ఎన్టీఆర్ బొమ్మకు దండాలు పెట్టినా వెన్నుపోటు ఎపిసోడ్ కారణంగా ఆయన వైపు ఎన్టీఆర్ అభిమానులు టర్న్ కాలేదు. ఇపుడు మనవడు ఎన్టీఆర్ అంటే వారు ఈ వైపునకు వస్తారా అన్నదే చర్చగా ఉంది. అయితే కూతురు కొడుకు కాబట్టి ఎంతో కొంత సెంటిమెంట్ పండవచ్చు అంటున్నారు. కానీ నూరు శాతం ఈ విగ్రహాల రాజకీయాలతో లోకేష్ మహానాయకుడు కాలేరు అని అంటున్న వారూ ఉన్నారు. లోకేష్ షార్ట్ కట్ మెదడ్స్ వదిలేసి ప్రజా సమస్యల మీద పోరాడితేనే ఎప్పటికైనా మేలు జరుగుతుంది అని టీడీపీలోని పెద్దలే సూచిస్తున్నారు.

# తమ్ముళ్లలో చిగురిస్తున్న ఆశలు

విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కు ఇప్పుడిప్పుడే ఆశలు చిగురిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకూ పార్టీ నేతల నుంచి క్యాడర్ వరకూ కొంత నిస్తేజంలో ఉంది. కార్యక్రమాల్లో కూడా పాల్గొనకుండా కుంటిసాకులు చెప్పే పరిస్థితి ఉంది. అయితే ఇప్పుడిప్పుడే మెల్లగా పరిస్థితులు మారుతున్నాయి. నేతలందరూ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. వారికి వేరే ఆప్షన్ లేకుండా చేయడంతోనే ఇప్పుడు వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయని పరిస్థితి ఉంది. టీడీపీలో ఉన్న నేతలకు వేరే ఆప్షన్ లేదు. చంద్రబాబును నమ్మి ఉండాల్సిందే. వైసీపీలోకి వెళ్లినా వారికి పెద్దగా ప్రయోజనం ఉండదని తెలుసు. అందుకే టీడీపీనే నమ్ముకుని ఉంటే ఎమ్మెల్యేగా గెలిస్తే చాలన్న భావన చాలా మందిలో ఇటీవల కాలంలో కనిపిస్తుంది. అందుకే గత రెండేళ్ల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న కొండ్రు మురళి, ముత్తముల అశోక్ రెడ్డి, పితాని సత్యనారాయణ వంటి నేతలు జెండాలు పట్టక తప్పనిసరి పరిస్థితి ఉంది.వచ్చే ఎన్నికలు కేవలం చంద్రబాబుకు మాత్రమే కాదు తమకు కూడా పరీక్ష అని టీడీపీ నేతలకు తెలియంది కాదు. తాము రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నియోజకవర్గాల్లో పట్టు కోల్పోకూడదు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలన్న తాపత్రయం ప్రస్తుతం టీడీపీ నేతల్లో కన్పిస్తుంది. అధికార పార్టీపై విమర్శలు చేస్తూ చికాకు పెడుతూ చంద్రబాబు కొంత మేర సక్సెస్ అయ్యారనే నేతలు భావిస్తున్నారు.క్షేత్రస్థాయిలో ప్రజల్లో కూడా కొంత మార్పు వచ్చిందని టీడీపీ నేతలు గ్రహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి వాటిపై ప్రజలు తిరిగి చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని సీనియర్ టీడీపీ నేత ఒకరు వ్యాఖ్యానించారు. దీని ఫలితం సార్వత్రిక ఎన్నికల్లో ఉంటుందని ఆయన విశ్లేషించారు. అందుకే ఇటీవల కాలంలో పార్టీ నేతలు సయితం కార్యక్రమల్లో పాల్గొంటూ పార్టీకి దన్ను గా నిలుస్తున్నారు. చంద్రబాబు ఈ పరిణామాలు చూసిన తర్వాత ఖుషీగా ఉన్నారు.

# ఈ ఏడాది భారీగా తగ్గిన సాగు విస్తీర్ణం

విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)పంటలు పండించినా గిట్టుబాటు ధరలు రాకపోవడం, పెట్టుబడి ఖర్చులు అంతకంతకు పెరగడం, ఏడాదిన్నరగా కొనసాగుతున్న కరోనా సంక్షోభం ఇత్యాది కారణాల వలన ప్రస్తుత ఖరీఫ్ సేద్యం భారీ మార్పుల దిశగా పయనిస్తోంది. పంటల సాగు తగ్గడం ఒక ఎత్తయితే, జిల్లాలు, ప్రాంతాల వారీగా పంటల సరళిలో మార్పులు కొట్టచ్చినట్లు కనిపిస్తున్నాయి. మొత్తమ్మీద వరి, పత్తి, వేరుశనగ, చెరకు సాగు క్షీణిస్తుండగా పప్పుధాన్యాలు, మిరప వైపు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. రాయలసీమలో ఈ తడవ మంచి వర్షాలు పడినందున పంటల్లో వైవిధ్యం కనిపిస్తోంది. సీజన్‌లో మూడు మాసాలు పూర్తవుతుండగా ఈపాటికి కావాల్సిన సాధారణ సాగులో మూడున్నర లక్షల హెక్టార్లు (సుమారు 8.7 లక్షల ఎకరాలు) తగ్గింది. ఆహారధాన్యాలు 1.49 లక్షల హెక్టార్లు (3.7 లక్షల ఎకరాలు) తగ్గింది. ఆగస్టు 25 నాటికి ప్రభుత్వ గణాంకాల ప్రకారం సీజన్ నార్మల్ 37.33 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటికి 29 లక్షల హెక్టార్లు సాగు కావాలి. 25.51 లక్షల హెక్టార్లలోనే పంటలు సాగు చేశారు. 12 శాతం తక్కువ. ఆహారధాన్యాలు ఈపాటికి 15.12 లక్షల హెక్టార్లలో వేయాల్సి ఉండగా 13.63 లక్షల హెక్టార్లలో వేశారు. లోటు పది శాతం. ఉత్తరాంధ్ర, గుంటూరు జిల్లా పల్నాడు, ప్రకాశం, నెల్లూరులో వర్షాభావం వలన సాగు తగ్గగా, ఇదే సమయంలో నీటి వసతి కలిగిన కొన్ని చోట్ల సైతం సాగు తగ్గడం గమనార్హం.శ్రీకాకుళంలో వర్షాభావం మూలంగా 50 వేల హెక్టార్లలో సాగు తగ్గగా అందులో వరి 41 వేల హెక్టార్లలో తగ్గింది. విజయనగరంలో 20 వేల హెక్టార్లలో సేద్యం తగ్గగా వరి 5 వేల హెక్టార్లు. ఇంకా మొక్కజన్న, పత్తి, చెరకు, జూట్ సైతం తగ్గాయి. విశాఖలో 52 వేల హెక్టార్లలో సాగు తగ్గగా వరి 29 వేల హెక్టార్లలో పడలేదు. రాగులు, తృణధాన్యాలు, చెరకు, పసుపు కొద్ది మోతాదులో తగ్గాయి.డెల్టాకు సమయానికే నీరు వదిలినప్పటికీ తూర్పుగోదావరిలో 25 వేల హెక్టార్లలో సాగు తగ్గింది. వరి 18 వేల హెక్టార్ల లోటులో ఉంది. ఆరు వేల హెక్టార్లలో పత్తి, చెరకు 5 వేల హెక్టార్లలో, మినుములు తగ్గాయి. పశ్చిమగోదావరిలో ఇప్పటి వరకు 31 వేల హెక్టార్లు తగ్గగా వరి 21 వేల హెక్టార్లలో వేయలేదు. చెరకు 6 వేల హెక్టార్లు, పత్తి 3 వేల హెక్టార్లలో సాగు కాలేదు.ఈ తడవ కృష్ణా డెల్టాకు సకాలంలో నీరు విడుదల చేశారు. కృష్ణాలో ఈపాటికి కావాల్సిన సాగులో 13 వేల హెక్టార్లు తగ్గింది. పత్తి 10 వేల హెక్టార్లు, చెరకు 5 వేల హెక్టార్లు, మిరప 2 వేల హెక్టార్లు తగ్గగా వరి ఏడు వేల హెక్టార్లలో పెరిగింది. సాగునీటి వసతి ఉన్నందున వరి వైపు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. రాష్ట్రంలోకెల్ల గుంటూరు జిల్లాలో అత్యధికంగా సాగు తగ్గింది. ఇప్పటికి సాగు కావాల్సిన దాంట్లో 1.04 లక్షల హెక్టార్లు సాగు కాలేదు. ప్రధానంగా పత్తి 67 వేల హెక్టార్లు, కందులు 10 వేల హెక్టార్లు, మినుములు 6 వేల హెక్టార్లు, ఇంకా పెసలు, జూట్, పసుపు, పొగాకు అన్నీ లోటులోనే కొనసాగుతున్నాయి. ప్రకాశంలో 21 వేల హెక్టార్లలో సాగు క్షీణించగా కందులు 16 వేల హెక్టార్లు, సజ్జలు 5 వేల హెక్టార్లు, పత్తి 4 వేల హెక్టార్లు తగ్గాయి. ఇక్కడ మిర్చి 3 వేల హెక్టార్లు, వరి 2 వేల హెక్టార్లు పెరిగాయి. సీజన్ మొదలు వర్షాభావంలోనే మగ్గుతున్న నెల్లూరులో మామూలుగా అయితే 4 వేల హెక్టార్లలో సాగు తగ్గగా వరి ఇప్పటికి సాగు కావాల్సినమేర సాగైంది. కాగా అనూహ్యంగా కండలేరు, సోమశిలలో సమృద్ధిగా నీరుండటంతో నిరుడు ఈ సమయానికి 84 వేల హెక్టార్లలో వరి వేశారు. ఈ మారు కూడా ప్రాజెక్టులలో పుష్కలంగా నీరున్నప్పటికీ 42 వేల హెక్టార్లే సాగైంది. నెల్లూరు సన్నాలకు గిట్టుబాటు రేటు రానందున వరి సేద్యంపై రైతులు విముఖంగా ఉన్నారని చెబుతున్నారు.చిత్తూరులో మొత్తంగా 9 వేల హెక్టార్లలో సాగు తగ్గింది. వరి 19 వేల హెక్టార్లు పెరిగింది. సజ్జలు, రాగులు, మొక్కజన్న స్వల్పంగా పెరిగాయి. వేరుశనగ 14 వేల హెక్టార్లు, చెరకు 7 వేల హెక్టార్లు తగ్గాయి. ఇంకా మైనర్ మిల్లెట్స్, ఇతర పప్పుధాన్యాలు సైతం తగ్గాయి. కడపలో మొత్తంగా వెయ్యి హెక్టార్ల సాగు తగ్గింది. వరి 3 వేల హెక్టార్లు పెరగ్గా, సజ్జలు, జన్నలు,

కందులు, పసుపు స్వల్పంగా తగ్గాయి. వేరుశనగ 2 వేల హెక్టార్లలో తగ్గింది. అనంతపురం పంటల సరళిలో వైవిధ్యం కనిపిస్తోంది. ఈ సారి 30 వేల హెక్టార్లలో సాగు పెరిగింది. వేరుశనగ 60 వేల హెక్టార్లలో క్షీణించింది. వరి 6 వేల హెక్టార్లు, మొక్కజన్న 6 వేల హెక్టార్లు, కందులు 20 వేల హెక్టార్లు, పత్తి 10 వేల హెక్టార్లు పెరిగాయి. ఆముదాలు సైతం వెయ్యి హెక్టార్లు పెరిగాయి. కర్నూలు మొత్తం సాగులో 38 వేల హెక్టార్లు తగ్గగా వేరుశనగ 25 వేల హెక్టార్లు, పత్తి 21 వేల హెక్టార్లు, కందులు 16 వేల హెక్టార్లు, మొక్కజన్న 6 వేల హెక్టార్లు పెరిగాయి. మిర్చి పెరిగే అవకాశముంది. సజ్జలు, వరి, తృణధాన్యాలు తగ్గాయి. ఉల్లి బటాబటిగా సాగైంది. ఖరీఫ్ తొలి మూడు మాసాల్లో పంటల సరళిలో మార్పులు చోటు చేసుకోగా సీజన్ ముగిసే నాటికి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలని నిపుణులు పేర్కొంటున్నారు.

## ఇప్పుడు భారతమ్మ భజన...



గుంటూరు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)భజన చేసే విధం తెలియండీ అంటూ సాగే సంప్రదాయ కీర్తనలు రాజకీయ జీవుల కోసమే అన్నట్లున్నాయి. ఎవరు గద్దె మీద ఉంటే వారి మెప్పు కోసం తపన పడుతూ స్తోత్ర పాఠాలు వల్లె వేయడం నేతాశ్రీలకు అలవాటే. ఇన్నాళ్ళూ షర్మిలమ్మ, విజయమ్మ అన్న వైసీపీ గొంతులే ఇపుడు భారతమ్మ అంటూ తెగ పొగుడుతున్నాయి. నిజానికి జగన్ సతీమణిగా మాత్రం వైఎస్ భారతి జనాలకు పరిచయం. జగన్ కూడా తన కుటుంబం గురించి ఎక్కడా బయట చెప్పుకోరు. కానీ ఈ మధ్య కాలంలో భారతమ్మ టీడీపీ అనుకూల మీడియా వార్తల ద్వారా ఫోకస్ లోకి వస్తున్నారు. ఒకవేళ ఏ కారణం చేతనైనా జగన్ జైలుకు వెళ్తే భారతమ్మే సీఎం అని అపర జ్యోతీష్కుల మాదిరిగా టీడీపీ అనుకూల మీడియా వార్తలు వార్చి వడ్డిస్తోంది.బహుశా ఈ వార్తల ప్రభావమో లేక ముందు చూపో తెలియదు కానీ వైసీపీ నేతలు మాత్రం వైఎస్ భారతిని కీర్తించడం అలవాటు చేసుకున్నారు. శ్రీకాళహస్తికి చెందిన వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి అందరి కంటే ఒకడుగు ముందుకు వేసి తన ఏరియాలో జగన్, భారతమ్మల భారీ ఎత్తున కటౌట్ పెట్టి మరీ ఈ మధ్య బాగానే సందడి చేశారు. జగన్ రాజకీయాల్లోకి వచ్చాక ఫస్ట్ టైమ్ వైఎస్ భారతి తో కలసి అలా కటౌట్ మీద కనిపించారు. ఫ్లెక్సీల మీద మెరిశారు. ఇక ఆయన బాటలో చాలా చోట్ల జగన్ వైఎస్ భారతి కి పెళ్ళి రోజుల శుభాకాంక్షలు చెబుతూ కీలక నేతలే హడావుడి చేశారు.మరోవైపు కొందరు ముఖ్య నేతలు మీడియా సమావేశాలలో వైఎస్ భారతిని పొగడడం ఆశ్చర్యం కలిగించింది. వైఎస్ భారతి లేకపోతే జగన్ రాజకీయ జీవితంలో ఇన్ని విజయాలు దక్కేవి కావు అంటూ వారు చెప్పడం జరిగింది. జగన్ కాంగ్రెస్ ని ఎదిరించి జైలు పాలు అయిన వేళ భారతి చూపిన ధైర్యం ఒక వైపు సొంత మీడియా సంస్థను, మరో వైపు వ్యాపారాలను చూసుకుంటూ ఇంకో వైపు చిన్న పిల్లలను సాకుతూ భర్త ఎంతో మనో ధైర్యాన్ని ఇచ్చిందని పలువురు వైసీపీ నేతలు విశ్లేషించడం కూడా జరిగింది. ఒక విధంగా జగన్ ఈనాటి రాజ వైభోగం వెనక వైఎస్ భారతి ఉన్నారని వారు అంటూండడం విశేషం.ఇప్పటి దాకా జగన్ తో పాటు ఫొటోలలో కనిపించేది తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిలమ్మ మాత్రమే. పార్టీ క్యాడర్ కూడా వారి పేర్లే వల్లించేవారు. కానీ ఇపుడు సీన్ లోకి వైఎస్ భారతి ఎంటర్ అయ్యారు. ఆ రెండు పేర్లు కూడా మాయమయ్యాయి. జగన్ తో పాటుగా సతీమణికి కూడా పార్టీ నీరాజనాలు పడుతోంది. బహుశా ఇదంతా భవిష్యత్తు రాజకీయం కోసమే అన్న చర్చ కూడా ఉంది. జగన్ మీద సీబీఐ కేసులు ఉన్నాయి. ఆయన రాజకీయం ఏ రోజు అయినా తారు మారు అయితే అపుడు వైసీపీ తెర మీద మెరిసేది భారతమ్మే అంటున్నారు. అందుకే ముందుగా ఉత్సాహవంతులు భారతమ్మ భజన మొదలెట్టారని కూడా తెలుస్తోంది. ఇది ఇక్కడితో ఆగేది కాదని, ముందు ముందు మరింతగా జోరు అందుకుంటుందని కూడా చెబుతున్నారు. ఏది ఏమైనా కూడా వైసీపీ అంటే ఇపుడు జగన్ మాత్రమే కాదు, భారతమ్మ కూడా.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడం ఈ ప్రభుత్వ లక్ష్యం

### - మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

రామచంద్రాపురం సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)రామచంద్రాపురంలోని 9వ సచివాలయం పరిధిలో వాలంటీర్లతో కలిసి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పెన్షన్ లను పంపిణీ చేసారు. బుధవారం ఉదయం 6 నుండి రామచంద్రాపురంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి మాట్లాడుతూ వాలంటీర్లు వ్యవస్థ ద్వారా అందచేస్తున్న పెన్షన్ కార్యక్రమంను పరిశీలించాను. ఇంటింటికీ తిరుగుతూ చాలా అప్యాయంగా మాట్లాడుతూ పెన్షన్ అందుకుంటున్న వారిలో ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్న ధైర్యం చెబుతూ వాలంటీర్లు పెన్షన్ అందజేస్తున్నారు. పెన్షన్ అందుకుంటున్న వారిలో చిరునవ్వు జగనన్న మాకు తోడు ఉన్నాడు అన్న భరోసా కనపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, బయటకు వెళ్ళలేక కాలం గడుపుతున్న అవ్వలు,తాతలు జగన్మోహన్ రెడ్డిని దేవుడిచ్చిన బిడ్డలా భావిస్తున్నారు. ఇలాంటి గొప్ప నాయకుని పాలనలో నేను శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# పదవులలల సృష్టిలో జగన్ రికార్డ్



విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఆర్భాటంగా జగన్ పదవులు పంచారు. అలా ఇలా కాకుండా సంబరాలు చేసుకోమని క్యాడర్ కి చెప్పేశారు. ఈ మధ్య ఏపీలో 137 కార్పోరేషన్లకు చైర్మన్ తో పాటు పాలకవర్గాలను కూడా నియమించారు. ఇందులో రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు 71 ఉంటే మరో 66 జిల్లా స్థాయి పదవులు ఉన్నాయి. దీంతో తమకూ కుర్చీ దక్కింది అని నాయకులు అంతా తెగ హుషార్ చేస్తున్నారు. మరి ఈ పదవుల కథా కమామీషూ చూస్తే చాలా తమాషాగా ఉంటుందని అంటున్నారు. ఈ పదవులలో చాలా వాటిని ఇంతకు ముందు ఎవరూ చూడలేదు, పేర్లు కూడా వినలేదు అంటే అది జగన్ సర్కార్ అపర సృష్టి అన్న మాట.ఏపీ ప్రభుత్వం అసలే ఆర్ధికంగా నానా అవస్థలు పడుతోంది. గట్టిగా చెప్పాలంటే ఉద్యోగులకు జీతాలకే లాటరీ కొడుతున్న సీన్ ఉంది. మరి ఈ సమయంలో నామినేటెడ్ పదవులు అంటే గుది బండగానే చూడాలి. మరి ఇన్నేసి పదవులు పంపిణీ చేయడం అంటే అది వింతగానే కూడా చెప్పుకోవాలి. తమ వారికి పదవులు కావాలి మరి అందుకే జగన్ చాలా చాకచక్యంగా ఉన్న కార్పోరేషన్లను ముక్కలు చేసి మరీ తలా నలుగురికీ పంచేశారు. అంతే కాదు కొత్త పదవులు కూడా సృష్టించి ఇచ్చారు. ఈ పదవుల విధులు ఏంటో, విధానాలు ఏంటో కూడా ఎవరికీ తెలియదు. అంతే కాదు వీటికి నిధులు ఎట్లా సమకూరుస్తారో కూడా అర్ధం కాదు అంటున్నారు.నాట్యం, సంగీతం, సాహితం ఇలా అన్ని విభాగాలు కలిపి ఒకప్పుడు సాంస్కృతిక కార్పోరేషన్ ఉండేది. దాన్ని ఇపుడు నాలుగు చేసి జగన్ తలా ఒకటీ పంచేశారు. అది కూడా తమ వారికి ఇచ్చుకున్నారు, తప్ప ఆయా రంగాలలో నిష్ణాతులకు కాదని మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్ ఈ మధ్య విమర్శలు చేశారు కూడా. ఇక కళలు, భాష అంటే అంత చిన్న చూపా అని కూడా ఆయన నిలదీశారు. మరో వైపు ఆర్టీసీ ప్రభుత్వానికి చెందినది. విలీన ప్రక్రియ కూడా ఆ మధ్యన పూర్తి చేశారు. మరి దానికి కార్పోరేషన్ అని చెప్పడం విడ్డూరంగానే చూడాలి. దానికి కూడా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతాన్ని విడగొట్టి పదవులు ఇచ్చేశారు అంటున్నారు. ఇవే కాదు సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ అండ్ ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ట. స్మార్ట్ సిటీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అట. ఇక నగరాభివృద్ధి సంస్థల పేరిట కూడా పదవులు పంచారు.జగన్ పదవులు సృష్టించారు. కానీ వాటికి ఆఫీస్, స్టాఫ్, నిధులు ఇవన్నీ ఎవరు ఇస్తారు. మరి ఈ ప్రశ్న అడగకూడదేమో. దీనికి ఇంతకు ముందు కొంతమంది అలా అడిగి విసిగి వేసారిన వారున్నారు. వారే 56 బీసీ కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వీరంతా కలిపి దాదాపుగా ఏడు వందల మంది దాకా ఉంటారు. వీరికి ఆఫీస్ అన్నది ఈ రోజుకీ లేదు అని వేదన చెందున్నారు. ఇక జీతాలు అన్నారు కానీ అవి కూడా రావడంలేదు అన్నదే వారి ఆక్రోశం. ఇపుడు వారి పక్కన ఈ నామినేటెడ్ బ్యాచ్ కూడా ఉన్నారనుకోవాలి. గట్టిగా చెప్పాలంటే ఇందులో కొన్ని పదవులకే అన్ని రకాల సౌకర్యం ఉంది. మరి ఇన్నేసి పదవులు ఎందుకిచ్చారు అంటే పేరుకు ముందు తరువాత రాసుకోవడానికి, అలా పండుగ చేసుకోవడానికి. అంతే అంటున్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన వాసుద ఫాండేషన్

### సహకరించిన వైసీపీ నాయకులు నాకేశ్ రెడ్డి

కౌతాళం సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)మండల పరిధిలోని బదినేహల్ గ్రామం లో నకేష్ రెడ్డి ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో గ్రామంలో నిరుపేదల అయినటువంటి 20 కుటుంబాలకు ఒక కుటుంబానికి 5 వెలు మరియు 10 వేల రూపాయలు చొప్పున సహాయం చేయడం జరిగింది. వైసీపీ నాయకులు నకేష్ రెడ్డి వసుధ పౌండేషన్ వారికి బదినేహాల్ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కష్ట కాలంలో మమ్మల్ని ఆదుకున్నందుకు నిరుపేదలు అయినటువంటి మాల మల్లయ్య, బాపురం చిన్నమాబు సాబ్, బారికి ఉసేని, చాకలి రంగమ్మ, వీరు కూడా వసుధ ఫౌండేషన్ కు నాకేష్‌రెడ్డి కి తమ కుటుంబం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చేసి ఆదుకోవాలని శివారెడ్డి యూత్ సభ్యులు, రవి గౌడ్ యూత్ సభ్యులు తరపున కోరారు..

## ధ్వజస్తంభ ఆవిష్కరణలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, నుడా చైర్మన్

నెల్లూరు సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ధ్వజస్తంభం ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో నెల్లూరు గ్రామీణ నియోజవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ పాల్గొన్నారు. నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజన్, రామ్ నగర్, వేమాలశెట్టి బావి, శ్రీ వైద్య వీర రాఘవ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ఆవిష్కరణ లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోరుతూ శ్రీ వైద్య వీరరాఘవ ఆలయ కమిటీ సభ్యులు మరియు నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో నూతన ధ్వజస్తంభం నెలకొల్పేందుకు సంకల్పించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస యాదవ్ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకు చంద్రబాబు ఏం చేశాడు

తాడేపల్లి సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)చంద్రబాబు 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో చేయలేనిది.. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన రెండున్నరేళ్ళలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వివరించారు. ఉద్దానం కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని అన్నారు. వందేళ్ళ రాష్ట్ర చరిత్రలో కేవలం 11 మెడికల్ కాలేజీలు ఉంటే.. జగన్ మోహన్ రెడ్డి ఒక్క బటన్ నొక్కి కొత్తగా 16 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అద్భుతమైన పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ప్రజలంతా వేనోళ్ల కీర్తిస్తున్నారు. ఉత్తరాంధ్రలో జరుగుతున్న పరిణామాలు, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు, తెలుగు దొంగల పార్టీ నేతలకు హఠాత్తుగా ఉత్తరాంధ్ర అభివృద్ధి గుర్తుకురావడం హాస్యాస్పదంగా ఉంది. ఇక తెలుగు దొంగల పార్టీకి చెందిన రాష్ట్ర అధ్యక్షుడు రెండున్నరేళ్లు నిద్రపోయి ఇప్పుడు గంగిరెద్దులా రంకెలు వేస్తున్నాడు. – జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ఉత్తరాంధ్రలో ప్రధాన కేంద్రం అయిన శ్రీకాకుళం జిల్లాలో చాలా సమస్యలను చూశారు. ఉద్దానంలో సుమారు 70వేల మంది కిడ్నీ రోగులు ఉన్నారు. ఆవ్యాధితో పిట్టలు రాలినట్లు ప్రాణాలు కోల్పోతుంటే దాన్ని చూసి చలించిపోయిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఉద్దాన ప్రజలకు మంచినీటిని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.750 కోట్లతో హిరమండలం రిజర్వాయర్ నుంచి తాగునీటిని అందిస్తే, ఈ సమస్య నుంచి ఉద్దాన ప్రజలు బయటపడతారని యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు. అలాగే పలాసలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కిడ్నీ సేఫ్టీ ఆస్పత్రిని, 250 పడకలతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ను ఏర్పాటు చేశారు. వంశధార, నాగావళి అనుసంధానం కోసం ఉద్దేశించిన కాల్వ పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేస్తోంది. అలాగే ఏపీ–ఒడిశా సరిహద్దులో నేరడి బ్యారేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అన్న చంద్రబాబు భావనపాడు పోర్టు గురించి ఏ ఒక్కరోజు ఎందుకు మాట్లాడలేదు? ముఖ్యమంత్రి జగన్ దీనికి శ్రీకారం చుడుతూ, ఫేజ్ –1లో రూ. 4,361 వేల కోట్లు ఖర్చు చేస్తూ భావనపాడు పోర్టును 30 నెలల్లోనే నిర్మాణం చేయాలని భావిస్తున్నారు. త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఈ అంశాలన్నింటినీ ఉత్తరాంధ్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## కరోనాజగనోరా వైరస్

రంపచోడవరంసెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం పర్యటించారు. అంబేద్కర్ సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రుల జీవనాడి పోలవరం.. లక్షా 90 వేల నిర్వాసిత కుటుంబాల త్యాగం ఫలం పోలవరం. జగన్ రెడ్డి పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను విస్మరించారు. జగన్ రెడ్డి హామీలు గుప్పించిన నాడు మంత్రి కన్నబాబు తల ఆడించారని అన్నారు. నేను నిర్వాసితులను రెచ్చగొడుతున్నానని అంటున్నారు.. మీరు నిర్వాసితులను చూడటానికి ఎందుకు రాలేదు. చిట్ట చివరి నిర్వాసితుడికి నష్ట పరిహారం అందే వరకు మీ తరపున పోరాడేందుకు నేను సిద్ధం. ప్రభుత్వానికి ఇచ్చిన రెండున్నరేళ్లు సమయం వృధా అయ్యింది. ఒక పక్క కరోనా మరోక పక్క జగనోరా వైరస్ తో బాధపడుతున్నామని అన్నారు.

# సీపీఎస్ రద్దు కొరకు జనసంద్రమైన నెల్లూరు నగరం

### -ఫ్యాప్టో-ఎపిసిపిఎస్ యుఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మద్దతు ప్రకటించిన ఏపీఎన్జీవోలు

నెల్లూరు సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం శ్రీ నెల్లూరు నగరం నందు ఫ్యాప్టో–ఎపీసీపీఎస్ యుఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా బైక్ ర్యాలీ మరియు బారీ బహిరంగ సభకు ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావడంతో నెల్లూరు నగరం జనసంద్రాన్ని తలపించింది .ఈసందర్భంగా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ తాళ్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ పెన్షన్ భారాన్ని తగ్గించుకు నేందుకు ఉద్యోగులు,ఉపాధ్యాయుల పైకాన్ని పెట్టుబడుదారులకు అందుబాటులో ఉంచడానికి, ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం, ఈదుర్మార్గమైన,ఉద్యోగుల ఆర్థిక అస్తిత్వాన్ని బలహీన పరిచే కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలులోకి తెచ్చిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఈ నూతన పెన్షన్ విధానాన్ని అనుసరిస్తుందని,అందువల్ల పదవీ విరమణ అనంతరం వర్తించే పెన్షన్, గ్రాట్యుటీ,కమ్యూటేషన్ లాంటి ఆర్థిక భద్రత ఉద్యోగులు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు.ఈ విధానం ద్వారా ఉద్యోగులు నెల నెలా తమ జీతాల నుంచి దాచుకునే డబ్బును షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వాలు ఉద్యోగుల జీవితాలతో చదరంగం ఆడుతున్నారని ,ఇకనైనా ఈ చదరంగాన్ని ఆపి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నానమని తెలిపారు.నాడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా తమ ప్రభుత్వం ఏర్పడిన వారం రోజులలోనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానన్న హామీని నేడు ముఖ్యమంత్రిగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. అనంతరం సెక్రటరీ జనరల్ హజరత్ మాట్లాడుతూ అన్నా!సీపీఎస్ ను మనం అధికారంలోకి వచ్చిన వారంలో రద్దు చేస్తాను.దాన్ని గురించి పక్కనబెట్టు,ప్రతీ ఉద్యోగస్థుడికీ నేనివాళ చెబుతున్నాను,మీ అందరికీ నేను హామీ ఇస్తున్నాను. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు చేస్తాను అని వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ,1లక్షా 84 వేల కుటుంబాలలో వెలుగులు నింపాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రఫ్యాప్టో పూర్వపు చైర్మన్ బాబు రెడ్డి మాట్లాడుతూ ఇకనైనా కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే ఏకైక డిమాండ్ తో ఈ కార్యక్రమం నిర్వస్తున్నామని సీపీఎస్ రద్దు చేస్తారనే ఆశతోనే ఉద్యోగులు,ఉపాధ్యాయులు మొన్నటి ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి కి భారీ ఎత్తున గంపగుత్తగా ఓట్లు వేశారని కానీ , ఊరించి ఇలా ఉసూరు మనిపించటం బావ్యం కాదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎన్జీవో నెల్లూరు జిల్లా అధ్యక్షులు పెంచలరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా దిగి వచ్చి సీపీఎస్ రద్దు చేయకపోతే చరిత్ర తిరగరాయాల్సి వస్తుందని ,అనంతరం ఫ్యాప్టో నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఒడిదుడుకులతో సాగే షేర్ మార్కెట్ నందు ఉద్యోగులు,ఉపాధ్యాయుల పెన్షన్ విధానాన్ని ముడిపెట్టి మమ్మల్ని టెన్షన్ పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు.కో చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ ఇటీవల సీపీఎస్ ఉద్యోగులు రిటైర్ అయిన తరువాత వారికి అందుతున్న పెన్షన్ దినసరి కూలీల కంటే కూడా తక్కువగా అందుతుందని ఇది చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటి సెక్రటరీ జనరల్ రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ విధానంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు,ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తరువాత వర్తించే కరువు భత్యం,పీఆర్సీ పెంపు,హెల్త్ కార్డులు, మెడికల్ రీయింబర్స్మెంట్ మొదలయిన సదుపాయాలు అన్నీ దూరమై పోతాయని చెప్పారు.సదరు సమావేశంలో జిల్లా ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకులు శేషులు,రాజమనోహర్, దశరథ రాములు,సురేందర్ రెడ్డి, మాల్యాద్రి,ఎన్జీవో నాయకులు వెంకట స్వామి,కిరణ్,రాజేంద్ర పెంచలయ్య, గిరి,వర్మ,వెంకట్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.తదనతంరం కలెక్టర్ కార్యాలయ పాలనాధికారి సుబ్రహ్మణ్యం కి వినతిపత్రం సమర్పించారు.

## ఈకేవైసీ గడువు 15 వరకు పొడిగింపు

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ కోన శశిధర్

అమరావతి సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఆధార్ కార్డుతో ఎలక్ట్రానిక్ పద్ధతిన వినియోగదారుల రేషన్ కార్డుల అనుసంధానం చేసే (ఈ?కేవైసీ) గడువును మరో 15 రోజులు పొడిగిస్తున్నట్టు పౌర సరఫరాల శాఖ కమిషనర్ కోన శశిధర్ ప్రకటించారు. లబ్ధిదారులెవరూ ఇబ్బంది పడకూడదనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ముందు ప్రకటించిన దాని ప్రకారం ఈ?కేవైసీ నమోదు గడువు ఆగస్టు 31తో ముగిసింది. వరుస సెలవులు, పండుగలు రావడం, సర్వర్లు సరిగా పని చేయక పలు చోట్ల ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయలేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో గడువు పొడిగిస్తున్నట్టు తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్‌తో అనుసంధానం అవసరం లేదన్నారు.

## విజయవాడ పాత బస్తీ లో దారుణ హత్య

విజయవాడ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)విజయవాడలో మరో హత్య కలకలం రేపుతోంది. విజయవాడ వించి పేటలో స్థానికంగా నివాసం ఉండే ఇమ్రాన్ (32) అలియాస్ పిచ్చి ఇమ్రాన్ దారుణ హత్యకు గురయ్యాడు. ఇమ్రాన్ ను జాఫర్ అనే ఆటో డ్రైవర్ హత్య చేసినట్లు తెలుస్తోంది. గాంధీ బొమ్మ సెంటర్ లో ఇమ్రాన్. ఇమ్రాన్, జాఫర్ ల మధ్య డబ్బు విషయంలో అర్ధరాత్రి ఘర్షణ జరిగినట్టు సమాచారం. గొడవ పెరిగి చిలికి చిలికి గాలి వాన లాగి మారింది. విచక్షణ రహితంగా కత్తితో నరికి దుండగులు పరారయ్యారు.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. మృతుడు పలు డెకాయిట్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు సమాచారం

# సమస్యలు తీర్చేలా సచివాలయాలు ఉండాలి

**ఆకస్మికంగా వార్డు సచివాలయాలు తనిఖీ**

**ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ చాలా కీలకం**

**సచివాలయ సేవల గురించి ఇంటింటికి తెలియజేయాలి**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించండి**

**సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**

కర్నూలు, ఆగస్టు 31 ( విభారె) సమస్యలు తీర్చేలా నచివాలయాలు ఉ ండాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తూ సచివాలయ సేవలు గురించి గురించి ఇంటింటికి తెలియజేసి ప్రజల మన్ననలు పొందాలని సచివాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరావు ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం నంద్యాల పురపాలక సంఘం పరిధిలోని ప్రియాంక నగర్లో గల వార్డు సచివాలయం 35 మరియు రామ నాథ్ రెడ్డి నగర్ లో గల వార్డు సచివాలయం 36ను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.నంద్యాల పురపాలక సంఘం కమిషనర్ వెంకట కృష్ణ, నంద్యాల అర్బన్ తహసీల్దార్ రవికుమార్, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక, ప్రభుత్వ పథకాల పోస్టర్ లు తదితర వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సచివాలయంలో పరిధిలో ఎంత మందికి వ్యాక్సిన్ ఇచ్చారు...45 సంవత్సరాల పైబడిన వారు ఎంతమంది ఉన్నారు, రెండవ డోస్ ఎంతమంది వేయించుకోవాలి వంటి వివరాలను ఏఎన్ఎంను అడిగి రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మీ పరిధిలోని గర్భవతులు అందరికీ మోటివేషన్ చేసి వ్యాక్సినేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలని ఏఎన్ ఎంకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మీ వార్డు ప్రాంతంలోని మహిళలకు దిశా యాప్ పై అవగాహన కల్పించాలని మహిళా పోలీస్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కోవిడ్ వాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని వార్డు సచివాలయ ఏఎన్ ఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన వారందరికీ వ్యాక్సిన్ విధిగా వేయాలని సూచించారు. దీనిపై వలంటీర్లు, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సచివాలయాల సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంబంధించి ఎలిజిబుల్ మరియు ఇన్ ఎలిజిబుల్ లిస్ట్ నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలన్నారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల దగ్గరగా ఉంటూ మెరుగైన సేవలు అందించడంతో పాటు సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ వార్డు సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ అనేది చాలా కీలకమన్నారు. రిజిస్టర్ లను జాగ్రత్తగా మెయింటెన్ చేయాలని, ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజల అందరికీ అవగాహన కల్పించాలన్నారు.అందులో భాగంగా 35 వార్డులో సుబ్బలక్ష్మి అనే మహిళకు ఫోన్ చేసి దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్నార లేదా ఫోన్ లో నంద్యాల మునిసిపల్ కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడరు.

# ఐక్యమత్యంతోనే రాజ్యాంగ హక్కుల సాధన

**ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం**

నెల్లూరు ఆగస్టు 31 ( విభారె)ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ బహుజనుల ఐక్యతతోనే రాజ్యాంగ హక్కుల సాధన సాధ్యమవుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ యునైటెడ్ ఫోరం పేర్కొంది .ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ యునైటెడ్ ఫోరం 3వ వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరు దర్గా మిట్ట లోని అంబేద్కర్ భవనము నందు కేక్ కట్ చేసి, వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బిసి అండ్ మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ సలహాదారు నవాబ్ ఖాన్ మాట్లాడుతూ బిసి ఎస్సీ బిసి మరియు మైనార్టీలు అందరూ కలిసి ఒకే తాటిపై నడిచినప్పుడు మాత్రమే రాజ్యాంగంలోని హక్కులను సాధించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా కుదుముల సుబ్బారావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే , కాన్షీరామ్ ,బాబుజగజ్జీవన్ రామ్ , అబ్దుల్ కలాం వారి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పద్మావతి స్కూల్ లో హెడ్మాస్టర్ గా పనిచేసి రిటైరయిన అటువంటి కోటయ్యకి దుశ్శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాతంగి కృష్ణ. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు. పందిటి సుబ్బయ్య, ఎంప్లాయిస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు .గడ్డం శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు. దామోదర్, కోటేశ్వరరావు, షేక్ రసూల్, వెంకటేష్, కిరణ్, కుమార్, అల్లం వెంకయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జీవి కృష్ణ , హ్యూమన్ రైట్స్. చిట్టి తదితరులు పాల్గొన్నారు

# రోడ్ల సమస్యలపై జనసేన సమరభేరీ

విశాఖపట్నం ఆగస్టు 31 ( విభారె)జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని జనసైనికులు ప్రజాపోరాట దినోత్సవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రంలో రోడ్ల సమస్యలపై గళమెత్తేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు విశాఖ జనసేన నేత కోన తాతారావు తెలిపారు.విశాఖలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షల కిలోమీటర్ల రహదారులు దెబ్బతిని చిద్రంగా ఉన్నాయని,ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పేరుతో ఆర్భాటాలు చేస్తున్నారని,మౌళిక సదుపాయాలను కల్పించడంలో వైఫల్యం చెందిదని అన్నారు.

# ఈ మూడు అలవాట్లు మీ తల్లిని ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండేలా చేయగలవు



దేవుడు ప్రతిచోటా ఉండలేక అమ్మని సృష్టించాడు అంటారు. నిజమే, ప్రేమకి స్వచ్ఛమైన రూపంలా ప్రతిబింబిస్తుంది అమ్మ. తల్లి విలువ తెలిసిన ప్రతిఒక్కరికీ తల్లిప్రేమ విలువ తెలుస్తుంది. తల్లి అంటేనే ఒక అద్భుతం, కుటుంబానికి వెన్నెముకలా ఉంటూ, అందరి సంరక్షణకు బాధ్యత వహించే నిస్వార్ధ జీవి అమ్మ. ఈ ప్రపంచమంతా మనల్ని విడిచినా, మన చేయి వదలకుండా మనకు మద్దతునిచ్చే ఒకే ఒక వ్యక్తి అమ్మ. ఆమె ఉదారత, సంరక్షణ, ఆప్యాయత, క్షమాగుణం ఏ ఇతర వ్యక్తితోనూ సరితూగదు. ఒక తల్లి ప్రేమను నిర్వచించడం ఎంతటి వారికైనా ఒక సవాలుగానే ఉంటుంది. ప్రతి ఒక్కరి వ్యక్తిగత అవసరాలను నిరంతరం గమనిస్తూ, తనవారికోసం, ఎటువంటి త్యాగానికైనా సిద్దపడే అమ్మ అనిర్వచనీయం. అటువంటి అమ్మను జీవితాంతం సంతోషంగా చూసుకోవలసిన బాధ్యత మనమీద ఉంటుంది. అవునా? యా రక్తపోటును సహజంగా తగ్గించే మార్గమని నిపుణులు ఏమి చెబుతున్నారో మీకు తెలుసా?మీ రక్తపోటును సహజంగా తగ్గించే మార్గమని నిపుణులు ఏమి చెబుతున్నారో మీకు తెలుసా? కొన్నిరోజుల క్రితం, ప్రపంచ తల్లుల దినోత్సవం నాడు మంచిమంచి కాప్షన్లతో కూడిన చిత్రాలు, కొటేషన్లు, శీర్షికలను సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ, వారివారి తల్లుల మీద ఉన్న ప్రేమను ప్రపంచంతో పంచుకోవడం అందరమూ చూశాము. కానీ మిగిలిన సంవత్సరమంతా అదే ప్రేమను కొనసాగిస్తున్నారా? లేదా కేవలం సోషల్ మీడియాలో లైకులు, షేర్ల కోసమే అన్నట్లు పోస్ట్లు చేశారా? ఇక్కడ ఎవరినీ కించపరచడం లేదు. తల్లులను గుండెలలో పెట్టుకుని చూసే పిల్లలు ఉన్నట్లే, వారిని నిరంతరం తమచేష్టలతో భాదపెట్టే వారు కూడా ఈ ప్రపంచంలో సర్వసాధారణం. మారుతూ ఉన్న టెక్ ప్రపంచం కారణంగా పక్కన చేరి, బాగోగులు అడగాల్సిన వారు ఎప్పుడో కానీ, మెసేజ్ లేదా కాల్స్ ద్వారా చుట్టపు చూపుగా పలకరిస్తూ సంబంధాల ఉనికినే ప్రశ్నార్ధకం చేస్తున్నారు అన్నది వాస్తవం. ఆమెకు ఖరీదైన బహుమతులను ఇవ్వడానికి బదులుగా, ఇక్కడ చెప్పబడిన మూడు అలవాట్లను పాటిస్తున్నారేమో గమనిస్తూ ఉండండి. ఈ మూడు అలవాట్లు, ఆమెను సంతోషంగా, ఆరోగ్యంగా ఉ ండేందుకు దోహదం చేస్తాయి. ఎష్ట్రవబవ 3డయాబెటిక్ ఫుట్ అంటే ఏమిటో తెలుసుకోండి, దీని కారణంగా పాదాలకు గాయం అవుతుందనే భయం ఉందా : డయాబెటిక్ ఫుట్ అంటే ఏమిటో తెలుసుకోండి, దీని కారణంగా పాదాలకు గాయం అవుతుందనే భయం ఉందా 1. పోషకాహారాన్ని తీసుకోవడం: తల్లి, వారి పిల్లలు తినగా మిగిలిపోయిన ఆహారాన్ని తినే అలవాటును కలిగి ఉంటుంది. దీనికి కారణం, ఆమె ఆహారాన్ని వృథాచేయటానికి ఇష్టపడకపోవడమే. మరియు కష్టపడి సంపాదించినది అన్న భావన. ఇలా పిల్లలు తినగా మిగిలిన బర్గర్/పాన్కేక్ వంటి ఆహారాలను తరచుగా తీసుకోవడం కారణంగా, శరీరంలో అదనపు కేలరీలు పేరుకొనిపోయే ప్రమాదం ఉంది. క్రమంగా ఇది ఊబకాయానికి దారితీయవచ్చు. మీ పిల్లలు తినే తీరు, పరిమాణం వయసు దృష్ట్యా మారుతుందని గ్రహించడం అత్యవసరం. పసిపిల్లలకు కొంత సమయం విరామం ఇచ్చిన తర్వాత భోజనం అవసరం ఉండవచ్చు, కానీ పెద్దలలో, జీర్ణవ్యవస్థ భిన్నంగా ఉన్న కారణాన, ప్రతి రెండు-మూడు గంటలకు ఒకసారి ఆహారాన్ని తీసుకోవలసిన అవసరం ఉండదు. కావున తీసుకునే ఆహారం మీద శ్రద్ద ఉంచడం అవసరం. అత్యవసర గర్భనిరోధకం: ఇది ఎప్పుడు ఉ పయోగించబడుతుంది మరియు ఎంత ప్రభావవంతంగా ఉ ంటుంది?అత్యవసర గర్భనిరోధకం: ఇది ఎప్పుడు ఉపయోగించబడుతుంది మరియు ఎంత ప్రభావవంతంగా ఉంటుంది? అంతేకాక, అధిక పనిఒత్తిడి కారణంగా మహిళల్లో అనేకమంది తరచుగా ఆహారాన్ని మరచిపోవడం, లేదా స్కిప్ చేయడం చేస్తుంటారు. సంవత్సరాలుగా, ఈ నిర్లక్ష్యం కొనసాగడం మూలంగా శరీరంలో అత్యంత ముఖ్యమైన పోషకలోపాలకు దారితీస్తుంది. శరీరం ఆరోగ్యకరమైన జీవక్రియలను 2. వ్యాయామం తప్పనిసరి: మన తల్లుల దైనందిక జీవనచర్యలలో బిజీషెడ్యూల్ నిమిత్తం, వ్యాయామానికి సమయం కేటాయించలేని స్థితిలో ఉంటూ ఉంటారు. కానీ ఒక ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలంటే, జీవనశైలికి సరిపోయేలా, మరియు శరీరం క్రియాశీలకంగా ఉండేందుకు వ్యాయామం తప్పనిసరిగా ఉంటుంది. వ్యాయామశాలకు వెళ్ళే సమయం లేనిపక్షంలో, ఇంటిలోనే కాస్త సమయం కేటాయించి కొన్ని వ్యాయామ పద్ధతులను అనుసరించడం మేలు. అంతేకాకుండా, జాగింగ్, నడక, ఏరోబిక్స్, యోగా వంటివి కూడా అనుసరించవచ్చు. క్రమంగా అదనపు కేలరీలు కరిగి, శరీరం చురుకుగా ఉ ండేలా సహకరిస్తుంది.

## ఆసీస్‌తో చారిత్రక సిరీస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తాలిబన్లు

కాబూల్: అఫ్గానిస్తాన్‌లో తాలిబన్ల పాలన మొదలయ్యాక ఆ దేశ క్రికెట్ భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధత నేపథ్యంలో తాలిబన్ ప్రతినిధి అహ్మదుల్లా వసీఖ్ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. తాలిబన్లు అఫ్గాన్ క్రికెట్ విషయాల్లో తల దూర్చబోరని స్పష్టమైన హామీ ఇచ్చారు. అంతర్జాతీయ షెడ్యూల్ ప్రకారం యధావిధిగా మ్యాచ్‌లు ఆడవచ్చని, తమవైపు నుంచి ఎటువంటి అభ్యంతరం ఉండబోదని భరోసా ఇచ్చారు. తమకు ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు ముఖ్యమని, తమ దేశ క్రికెట్ జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినా, విదేశీ జట్లు తమ దేశానికి వచ్చినా ఎటువంటి అభ్యంతకాలు కానీ అంతరాయాలు కానీ ఉండబోవని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం నవంబరులో జరగాల్సిన ఆసీస్ పర్యటన యధావిధిగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో అఫ్గాన్ జట్టు నవంబర్ 27న ఆసీస్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తలపడబోతుంది.

# మనీలాండరింగ్ కేసులో స్టార్ హీరోయిన్!!



ప్రస్తుతం బాలీవుడ్ తో పాటు దేశ వ్యాప్తంగా ఎక్కువగా వినిపిస్తున్న పేరు జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ఇటీవల కాలంలో ఈమె పవన్ కళ్యాణ్ ప్రస్తుతం నటిస్తున్న హరి హర వీరమల్లు సినిమాలో కూడా నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మొత్తానికి బాలీవుడ్ తో పాటు అంతటా కూడా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా దూసుకు పోతున్న జాక్వెలిన్ ఫెర్నాండెజ్ అనూహ్యంగా మనీలాండరింగ్ కేసులో చిక్కుకుంది. ఆమె గత కొన్నాళ్లుగా చెన్నైకు చెందిన పారిశ్రామిక వేత్తతో సహజీవనం సాగిస్తుంది. ఆమె కోసం సదరు వ్యాపార వేత్త రూ.175 కోట్లు పెట్టి ముంబయిలోని అత్యంత ఖరీదైన ఏరియా అయిన జుహు లో సముద్రం కు ఎదురుగా ఉండేలా అత్యంత విలాసవంతంగా బంగ్లాను కొనుగోలు చేయడం జరిగింది.జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రియుడు మనీలాండరింగ్ వ్యవహారం సాగిస్తున్నట్లుగా అనుమానాలు ఉండటంతో ఈడీ సోదాలు నిర్వహించింది. జుహులోని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఇంట్లో కూడా సోదాలు నిర్వహించగా పలు డాక్యుమెంట్లు మరియు ఇతర విషయాలు బయట పడ్డాయి. ఎంతో మందిని బ్లాక్ మెయిల్ చేయడం మొదలుకుని చీటింగ్ చేయడం వరకు ఎన్నో కేసులు నమోదు అయ్యాయి. ఆయన జైల్లో ఉండే మనీలాండరింగ్ ను నడిపించిన ఘనుడుగా ఈడీ అధికారులు చెబుతున్నారు. జాక్వెలిన్ ప్రస్తుతం అతడి భాగస్వామిగా ఉన్న కారణంగా ఆ ఇంట్లో ఆమె ఉంటున్న కారణంగా ఆమెకు కూడా ఈ కేసుతో సంబంధం ఏర్పడిందని అంటున్నారు.అయితే ఇప్పటి వరకు ఆమెను ఒక నింధితురాలిగా మాత్రం విచారించలేదని.. అతడికి సంబంధించిన వ్యవహారాల్లో ఈమె భాగస్వామ్యం ఎంత అనేది తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నామని.. ప్రత్యక్షంగా మనీలాండరింగ్ వ్యవహారంతో జాక్వెలిన్ కు సంబంధాలు ఉన్నట్లుగా వెల్లడి అయితే కేసు బుక్ అవ్వడం ఖాయం అంటూ అధికారులు చెబుతున్నారు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ విషయంలో ప్రస్తుతం బాలీవుడ్ మీడియా పలు కథనాలు ప్రచురిస్తుంది. కాని ఇప్పటి వరకు ఆమె ఏ విషయమై స్పందించలేదు. ఆమెకు సంబంధించినంత వారు మాత్రం కేసుతో సంబంధం లేదు అంటూ మీడియాకు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. కాని ఆమె మాత్రం బాహాటంగా స్పందించడం లేదు.

# 'డియర్ మేఘ' కు కలిసొచ్చే అంశాలు..!


కరోనా సెకండ్ వేవ్ ప్రభావం తర్వాత థియేటర్లలో ప్రతీవారం అర డజను చిన్న సినిమాలు సందడి చేస్తున్నాయి. ఈ శుక్రవారం (సెప్టెంబర్ 3) ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రాల్లో "డియర్ మేఘ" కూడా ఉంది. మేఘా ఆకాష్ - అరుణ్ ఆదిత్ - అర్జున్ సోమయాజుల ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ - టీజర్ - ట్రైలర్ - సాంగ్స్ మంచి స్పందన తెచ్చుకుని ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మరో మూడు రోజుల్లో థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడానికి మేకర్స్ శరవేగంగా ప్రమోషన్స్ చేస్తున్నారు.ఏసియన్ సినిమాస్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 300 థియేటర్లలో గ్రాండ్ గా "డియర్ మేఘ" చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. మంచి ఫీల్ గుడ్ అండ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ సినిమాను ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా క్లీన్ 'యూ' (జ) సర్టిఫికేట్ జారీ చేసింది సెన్సార్ బోర్డ్. అలానే ఈ సినిమా నిడివి కూడా 124 నిమిషాలు ( 2గంటల 4 నిమిషాలు) మాత్రమే అని తెలుస్తోంది. ప్రేక్షకులు ఓటీటీ కంటెంట్ కి అలవాటు పడిపోయిన ఈరోజుల్లో.. వారిని రెండున్నర మూడు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం ఫిలిం మేకర్స్ కు కష్టంగా మారింది.ఈ నేపథ్యంలో ఇప్పుడు 'డియర్ మేఘ' చిత్రాన్ని క్రిస్పీ రన్ టైంలో జనాలకు చూపించాలనుకోవడం సరైన నిర్ణయమనే చెప్పాలి. ఈ ముక్కోణపు ప్రేమకథతో మంచి ఎమోషన్స్ ఉన్నందున ఈ సినిమా ఆడియన్స్ ని కచ్చితంగా అలరిస్తుందని చిత్ర బృందం ధీమాగా ఉన్నారు.




ఇటీవల 'రాజ రాజ చోర' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న హీరోయిన్ మేఘా ఆకాష్.. ఈ సినిమాకు ప్లస్ అవుతుంది. కొత్త దర్శకుడు ఎ.సుశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించాడు. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అర్జున్ దాస్యన్ ఈ సినిమాని నిర్మించారు.'డియర్ మేఘ" చిత్రానికి హరి గౌర సంగీతం సమకూర్చారు. ఐ. ఆండ్రూ సినిమాటోగ్రఫీ అందించగా.. పీఎస్ వర్మ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. ప్రవీణ్ పూడి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఇక సెప్టెంబర్ 3న శ్రీనివాస్ అవసరాల 'నూటొక్క జిల్లాల అందగాడు' తో పాటుగా మరికొన్ని చిన్న సినిమాలు అదృష్టాన్ని పరీక్షించుకోడానికి వస్తున్నాయి. వీటిలో ఏవేవి ప్రేక్షకాదరణ దక్కించుకుంటాయో చూడాలి.

# 20 ఏళ్లుగా త్రివిక్రమ్ రెంట్ చెల్లిస్తున్నాడు

టాలీవుడ్ స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ రచయితగా తన ప్రస్థానం మొదలు పెట్టాడు. కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం చాలా ఇబ్బందులు పడ్డాడు. ఒకానొక సమయంలో ఆఫర్లు లేక.. ఆర్థికంగా ఇబ్బంది పడ్డ సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి త్రివిక్రమ్ ప్రస్తుతం ఇండస్ట్రీలో టాప్ దర్శకుల్లో ఒకరు అనడంలో సందేహం లేదు. ఆఫర్ల కోసం ప్రయత్నిస్తున్న సమయంలో త్రివిక్రమ్ పంజాగుట్టలో సునీల్ ఇంకా కొందరితో కలిసి ఉండేవాడు. ఆ సమయంలోనే రచయితగా బిజీ అయ్యాడు. అందుకే ఆ రూమ్ ను సెంటిమెంట్ గా త్రివిక్రమ్ కొనసాగిస్తూ వస్తున్నాడు.పంజాగుట్టలో ఆ రూములో త్రివిక్రమ్.. దశరథ్ మరియు సునీల్ లు ఉండేవారు. ముగ్గురు కూడా బిజీ అయ్యారు. త్రివిక్రమ్ మాత్రం ఆ ఇంటిని వదిలి పెట్టలేదు. తాను ఒక సెంటిమెంట్ గా భావించి ఆ ఇంటికి రెంటు చెల్లిస్తూనే ఉ న్నాడు. ఇప్పటికి ఆ రూము తన పరిధిలోనే త్రివిక్రమ్ ఉంచుకున్నాడు. దాదాపుగా ఇరవై ఏళ్లుగా త్రివిక్రమ్ ఆ రూము కు రెంటు చెల్లిస్తున్నాడు. అప్పుడప్పుడు ఆ రూముకు ఇప్పటికి కూడా వెళ్తూ ఉ ంటాడని ఆయన సన్నిహితులు శిష్యులు అంటూ ఉన్నారు. త్రివిక్రమ్ సెంటిమెంట్ లను ఎక్కువగా పట్టించుకోడు అనిపిస్తుంది. కాని ఆయన రూము విషయంలో మాత్రం సెంటిమెంట్ గా రెంటు చెల్లిస్తూ ఉన్నాడు.ఇప్పటికి కూడా ఆ రూముకు ఓనర్ కు అయిదు వేల రూపాయల చొప్పున చెల్లిస్తూ ఉన్నాడట. ఆ రూము ఎంతో మంది అడిగినా ఎక్కువ రేటుకు ఇవ్వమన్నా కూడా ఆ ఓనర్ కూడా త్రివిక్రమ్ కోసమే ఇంకా అలాగే ఉంచుతున్నారట. మొత్తానికి ఆ ఇల్లు విషయం.. త్రివిక్రమ్ చెల్లిస్తున్న రెంటు విషయం ఎంతో మందికి ఆశ్చర్యంగానే ఉంటుంది. పది పదిహేను సంవత్సరాలుగా ఆ విషయం చర్చనీయాంశంగానే ఉంటుంది. తాజాగా మరోసారి త్రివిక్రమ్ అద్దె రూము గురించిన విషయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు తో సినిమా కోసం రెడీ అవుతున్న త్రివిక్రమ్ మరో ఇండస్ట్రీ ఖాయంగా దక్కించుకుంటాడు అంటూ అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు.



# 'ఆహా కళ్యాణం' బ్యూటీ ఔరా అనిపించేలా

బాలీవుడ్ నటి వాణీ కపూర్ కెరీర్ ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం వరకూ ఏడాదికి ఒకట్రెండు సినిమాలు మాత్రమే చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు ఒకేసారి నాలుగైదు సినిమాలు చేసే రేంజ్ కి చేరుకుంది. వార్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత బిజీ నటిగా మారిపోయింది. వాణీ ఇటీవలే 'బెల్ బాటమ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా చక్కని రివ్యూల్ని అందుకున్నా కానీ కరోనా క్రైసిస్ పెద్ద దెబ్బ కొట్టింది. త్వరలోనే వాణీకపూర్ మరో రెండు సినిమాలతో బాక్సాఫీస్ ముందుకు రానుంది.'షంషేరా'..'చండీఘర్ కరే ఆశీక్' చిత్రాలు షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీగా ఉన్నాయి. ఈ రెండు చిత్రాలపైనా అమ్మడు భారీగానే ఆశలు పెట్టుకుంది. ఇప్పటివరకూ ఒకే ఏడాదిలో వరుసగా మూడు సినిమాలు రిలీజ్ అవ్వడం అన్నది అమ్మడి కెరీర్ లో ఇదే తొలిసారి.దురదృష్టవశాత్తూ 'బెల్ బాటమ్' బాక్సాఫీస్ ఫిగర్స్ ని ఆశించిన స్థాయిలో అందుకోకపోవడంతో ఈ రెండిటితోనైనా పెద్ద సక్సెస్ అందుకుని మరింత బిజీ అవ్వాలని ఆశిస్తోంది. ఇక టాలీవుడ్ లో 'ఆహా కళ్యాణం' చిత్రంతో వాణీ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమా పెద్ద సక్సెస్ అవ్వకపోడంతో తదుపరి అవకాశాలు రాలేదు. దీంతో బాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టి పనిచేస్తోంది. ఇక వాణీ కపూర్ ఇన్ స్టాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. నిత్యం ఏదో ఒక ఫోటో షూట్ తో ఫాలోవర్స్ కి టచ్ లో ఉంటుంది. టెప్టింగ్ ఫోటో షూట్లకు దూరంగా ట్రెడీషనల్ గాళ్ గానే ఆకట్టుకోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తుంది. తాజాగా సంప్రదయ పద్దతిలో ఓ కొత్త లుక్ లో దర్శనమిస్తోంది.గ్రీన్ కలర్ లంగా మ్యాచింగ్ జాకెట్ లో బ్యాక్ సొగసును ఆవిష్కరించి ఆకట్టుకుంది. నుదుటిన ఆ కోల ముఖాన్ని డామినేట్ చేసేంత పెద్ద పాపాడి బొట్టు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. దీనిపై అభిమానులు ఆసక్తికర కామెంట్లు చేస్తున్నారు. వాణీ కపూర్ హాట్ ఫోటోషూట్లు నిరంతరం అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల సైజ్ జీరో బాడీని మెయింటెన్ చేయడంతో లుక్స్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని నేటితరం వ్యాఖ్యల్ని జోడిస్తున్నారు.నాని సరసన ఆహాకళ్యాణంలో నటించిన వాణీ ఆ తర్వాత తెలుగు పరిశ్రమకు పూర్తిగా దూరంగా ఉంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**